జనవరి 20లోపు సర్వే పూర్తికావాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, జనవరి 15 : జనవరి 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్‌కార్డుల పంపిణీ పథకాలను జనవరి 20లోపు క్షేత్రస్థాయి సర్వే పూర్తికావాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి అధికారులతో సర్వేపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించి అర్హత లేని వాటిని తొలగించే విధంగా పకడ్బందీ సర్వే నిర్వహించి దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు భరోసాపై సర్వే చేసేం దుకు మండలంలోని తాసీల్దార్లు, మండల వ్యవసాయాధికారి స్థలాలను వ్యవసాయ యోగ్యం లేని స్థలాలుగా గుర్తించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లలో గుర్తించిన 36,206 కుటుంబాలను సందర్శించి జాబితా తయారు చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డుల విషయంలో తుది జాబితాలో చోటు లభించిన 6,647 కుటుంబాలను వాస్తవికంగా అర్హత ఉన్నదా లేదా అనేది గుర్తించాలన్నారు.

నోడల్ అధికారులతో సమీక్ష..

ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్తరేషన్ కార్డుల పథకాలకు అర్హులైన వారికి అందేవిధంగా జనవరి 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సర్వేలో అర్హులైన తెల్లరేషన్‌కార్డు దరఖాస్తుదారులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులను గుర్తించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్డీవో సుబ్రమణ్యం, జెడ్పీ సీఈవో యాదయ్య, పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయశాఖఅధికారి గోవిందనాయక్, సివిల్ సప్లయిఅధికారి విశ్వనాథ్, డీపీవో సురేశ్, నోడల్అధికారి విఠోబా, మున్సిపల్‌కమిషనర్ పవన్ పాల్గొన్నారు.

దవాఖానలో ప్రసవాలను పెంచాలి

వనపర్తి టౌన్, జనవరి 15 : పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానకు కావల్సిన అన్ని రకాల సౌకర్యాలను అందిస్తున్నామని, కావున ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారుసమావేశంలో డీఎం హెచ్ఓ శ్రీనివాసులు, సాయినాథ్‌రెడ్డి, సూపరింటెండెంట్ రంగారావు, పీఓలు, ఎంఈవోలు పాల్గొన్నారు.

పేదవాడి సొంతింటికళ నెరవేర్చడమే ధ్యేయం

ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

- **ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి**

గద్వాల, జనవరి 15 : పేదవాడి సొంతింటికళ నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని పేదప్రజల సొంతింటి కళ ఇందిరమ్మ ఇండ్ల తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇంటిమోడల్ నమూనాకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలసమయంలో ఇచ్చినమాట ప్రకారం ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను పేద ప్రజలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, నాయకులు బండారి భాస్కర్, గడ్డంకృష్ణారెడ్డి, శ్రీధర్ గౌడ్, వేణుగోపాల్, పద్మావెంకటేశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరూర్‌లో..

ధరూరు,జనవరి 15 : పేదవాడికి ఇళ్ళుంటే, అది వారికి కొండంత భరోసాఅని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇంటి నమూనా కార్యక్రమంలో ఆయన పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజి వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయ్‌కుమార్, రామన్న, శ్రీనివాస్‌రెడ్డి ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దాడిచేసిన వ్యక్తిని శిక్షించాలని ధర్నా

పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

అయిజ, జనవరి 15 : గొర్రెల కాపరిపై దాడిచేసి, గొర్రెలను హతమార్చిన ఉప్పరి వీరుపాక్షి కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వపల్లయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు డిమాండ్ చేశారు. మండలంలోని బింగిదొడ్డి గ్రామంలో గొర్రెలకాపరి వెంకటేశ్‌పై వీరుపాక్షి దాడి చేయడంతోపాటు రెండు గొర్రెపిల్లలను హతమార్చిన ఘటనా చోటు చోసుకున్నది. మంగళవారం బాధితుడి పక్షాన పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని దాడిచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని నిరసన తెలిపారు. అనంతరం సీఐ టాటా బాబుకు కలిసి హత్యాయత్నం కేసున మోదు చేయడంతో పాటు మూగజీవాలు హతమార్చిన ఘటనపై కేసు నమోదు చేయాలని కోరారు. ఇందుకు సీఐ సానుకూలంగా స్పందిం చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, మాదాసి, మాదారి కుర్వ సంఘం నాయకులు బజారి, పెద్దరాముడు, పెద్ద నర్సింహులు, తిప్పన్న, చిన్న నర్సింహులు, నరేశ్, తిక్కయ్య, మధు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిని పంప్‌హౌస్ పరిశీలన ఎమ్మెల్యే

పంప్‌హౌస్ వద్ద సిబ్బంది మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గోపాలపేట, జనవరి 15 : మండలంలోని ప్రజలు మంగళవారం సంక్రాంతి వేడుకలు ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు, ఏదుట్లలో వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు. వాలీబాల్ పోటీలను ప్రారంభించి, కోటమైసమ్మ బోనాల సందర్భంగా ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మండలకేంద్రంలో ఆయా గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసే పంప్‌హౌస్‌ను పరిశీలించారు. దీనిపై ఆయన పంప్‌హౌస్‌లోని సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఎద్దుల బండ్ల ప్రదర్శనలో పాల్గొని, తను ఎడ్ల బండిపైకి ఎక్కి ఆలయం చుట్టు ప్రదర్శన చేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఉమ్మడి మండల ఇన్‌చార్జి మంద సత్యశీలారెడ్డి, పార్టీ నాయకులు ఉన్నారు.

చెడుఅలవాట్ల నుంచి దూరం కావాలి

పాదయాత్రలో భాగంగా మాట్లాడుతున్న శివకరణ్‌సింగ్

అలంపూర్ చౌరస్తా, జనవరి 15:క్రాంతి కారుడు చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో 18 వేల కిలో మీటర్లు నడివిరికాలితో జమ్మూకాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రయాణం చేస్తున్నారని పేట్రియట్ చీఫ్ ఆఫ్ ఛాంపియన్ శివకరణ్‌సింగ్ అన్నారు. బుధవారం 44వ జాతీయ రహదారి గుండా పాదయాత్ర చేస్తూ ఉండవల్లికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లకు దూరం కావాలన్నారు. 2022 మార్చి 25న ఫతేపూర్ ఖరౌలి గ్రామం నుంచి పాద యాత్ర ప్రారంభించానని భారతదేశ తొలి పౌరుడి గ్రామంలో పాద యాత్ర ముగింపు చేయబోతున్నారు.

ఆనందోత్సవాలతో సంక్రాంతి

మల్దకల్, జనవరి 15 : మండలకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగను మూడురోజులపాటు ప్రజలు సంతోషాల మధ్య జరుపుకొన్నారు. మహిళలు ఇండ్లముందు ముగ్గులు వేశారు. అలాగే నువ్వుల రొట్టెలు, పిండి వంటలతో ఆహ్లాదకరంగా గడిపారు.

అయిజలో..

అయిజ, జనవరి 15 : మండలంలోని పలుగ్రామాల్లో భోగి, సంక్రాంతి, కనుమ పండుగను ఆనందోత్సవాలనడుమ ఘనంగా నిర్వహించారు. కనిపించారు.

వనపర్తిలో రంగవల్లులు

గోపాల్‌పేటలో

గోపాలపేట, జనవరి 15 : మండల ప్రజలు మంగళవారం ఆనందోత్సవాలతో సంక్రాంతి పండుగను నిర్వహించారు. మహిళలుకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు, జనవరి 15 : మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.

పెద్దమందడిలో..

పెద్దమందడి, జనవరి 15 : మండలంలోని ఆయా గ్రామాల్లో సంక్రాంతిని ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. దొడగుంటపల్లిలో ఛత్రపతి శివాజీ యూత్‌ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమం లో అశోక్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి

పాన్‌గల్, జనవరి15 : సంక్రాంతి, కనుమలను మండలంలోని వివిధ గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లో యువతీ, యువకులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. యువతులు ఇంటి ముందు వివిధ రకాల ముగ్గులతో అలంకరించుకున్నారు.

వడ్డేపల్లిలో..

వడ్డేపల్లి, జనవరి 15 : మండలంలోని గ్రామాల్లో సంక్రాంతి ఘనంగా నిర్వహించారు. పట్టణంలో వున్నవారు గ్రామాలకు చేరుకొని భోగి మంటలు, చలిమంటలు కాస్తూ

వనపర్తిలో ఇండ్ల ముంగిట రంగవల్లులు

వనపర్తిలో జిల్లా కేంద్రంలో ఇంటి ముందు చూడచక్కని రంగవల్లులు

వనపర్తి పట్టణంలో ముగ్గులు వేస్తున్న యువతులు

వనపర్తి పట్టణంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

ఆత్మకూరులో ముగ్గులు వేస్తున్న మహిళలు

పొల్కెపహాడ్‌లో ఎడ్ల బండ్ల ప్రదర్శన

మల్దకల్‌లో రంగు రంగుల ముగ్గులు వేస్తున్న బాలిక

వనపర్తిలో ముగ్గులు వేస్తున్న మహిళలు

వడ్డేపల్లిలో ఇళ్ళ దుటు వేసిన రంగవల్లులు

ఉత్సాహంగా క్రీడాపోటీలు

అమరచింతలో బహుమతులను అందజేస్తున్న డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

అలంపూర్ చౌరస్తా, జనవరి 15: యువకులు క్రీడారంగాల్లో రాణించాలని మాజీ అఖిల భారత సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉండవల్లి మండలంలోని కంచుపాడులో సురవరం వెంకట్రావు విజ్ఞాన కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో రాంకిషన్, మాజీ సర్పంచ్ శేషన్‌గౌడ్, సురవరం కపిల్, స్టేట్‌కౌన్సిల్ అనంద్ పాల్గొన్నారు.

మల్దకల్‌లో..

మల్దకల్, జనవరి 15 : గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలని నడిగడ్డ హక్కులపోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ అన్నారు. మంగళవారం ఉల్గెపల్లిలో ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. అనంతరం క్రీడాకారులకు డ్రస్సులను అందజేశారు. కార్యక్రమంలో ఆశన్న, తిమ్మప్ప, భూపతి యాదయ్య, రమేశ్, అంజి పాల్గొన్నారు.

సందెరాళ్ల పోటీలు

ధరూరు, జనవరి 15 : మండల కేంద్రంలో సందెరాళ్ల పోటీలను నిర్వహించారు. బీరప్పస్వామి యూత్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. శ్రీనివాసులు, పెద్దకిష్టన్న, ఆంజనేయులు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో నాగరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

వడ్డేపల్లిలో..

వడ్డేపల్లి, జనవరి 15 : మండలంలోని పైపాడులోని కొత్త కొట్టాలలో కబడ్డీ అండర్ 16 బాయ్స్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఇందులో 10టీమ్స్ పాల్గొనగా మొదటిబహుమతి రూ.1,300, షీల్డ్ దాతలు శంకర్ గౌడ్, వడ్డె వెంకటేశ్, బోయ శ్రీను, రెండోబహుమతి దాత రూ.1000, షీల్డ్ దాత స్వర్గీయ మురళీకృష్ణ, మూడో బహుమతి రూ.800 వెంకటేశ్ దాతలుగా వ్యవహరించారు. అన్నదాత తిమ్మప్ప, సహకరించారని నిర్వాహకులు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

అమరచింత, జనవరి 15 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీనాయకులు వెంకటేశ్, అజయ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని జెడ్పీ బాలుర పాఠశాల ఆవరణలో కబడీడ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రౌండ్ టీం జట్టు నిలవగా, రెండోస్థానంలో భగత్‌సింగ్ నగర్ నిలిచాయి.

నైపుణ్యాన్ని సాధించాలి

పాన్‌గల్, జనవరి15 : యువతీ, యువకులు క్రీడారంగంలో రాణించాలని ఎస్సై శ్రీనివాసులు అన్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లి, తెల్లరాళ్లపల్లితండాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఎస్సై క్రీడావిజేతలకు బహుమతులు అందజేశారు. గోప్లాపుల్‌లో క్రికెట్‌పోటీలు నిర్వహించగా సింగిల్‌విండో డైరెక్టర్ సాయిప్రసాద్‌గౌడ్, కిశోర్‌కుమార్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గిరిజనసంఘం ప్రధానకార్యదర్శి బాల్యానాయక్, లిటిల్‌స్టార్ పాఠశాల ప్రిన్స్‌పాల్ శేఖర్‌యాదవ్, ఐద్వామహిళాసంఘం జిల్లాఅధ్యక్షురాలు సాయిలీల, కృష్ణయ్య, సాయిలు పాల్గొన్నారు.

స్నేహపూర్వకంగా మెలగాలి

కొత్తకోట, జనవరి 15 : మండలంలోని కనిమెట్ట గ్రామంలో వాకిటి రవికుమార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఎస్సైఆనంద్ హాజరై మాట్లాడారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ రాణిపరమేశ్, సువర్ణ, నాగరాజు, మాజీ వైస్ ఎంపీపీ బాలరాజు, దీన్‌దయాల్, పరశురామ్ పాల్గొన్నారు.

కబడ్డీపోటీలు ప్రారంభం

అలంపూర్, జనవరి 15 : మండలంలోని క్యాతూరు గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను రాష్ట్రస్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

అలంపూర్, జనవరి 15 : మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

ఉల్గెపల్లిలో డ్రస్సులను పంపిణీ చేస్తున్న రంజిత్‌కుమార్

పాన్‌గల్‌లో బహుమతులు అందజేస్తున్న ఎస్సై శ్రీనివాసులు

ధరూర్‌లో విజేతను అభినందిస్తున్న శ్రీనివాసులు

అలంపూర్‌లో క్రీడారులతో రాష్ట్రస్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

ఉండవల్లిలో బహుమతులు అందజేస్తున్న ఐద్వా సభ్యులు

ఆర్డీఎస్ సాగునీటిని పారించాలి

- **సీపీఐ మాజీ జాతీయప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి**

అలంపూర్ చౌరస్తా, జనవరి 15 : ఆర్డీఎస్ కాలువ ద్వారా అలంపూర్ నియోజకవర్గానికి 80 వేల ఎకరాలకు సాగునీరు పారించాల్సి ఉన్న వివిధ కారణాల వల్ల 40 వేల ఎకరాలకు కూడా ఆర్డీఎస్ నుంచి సాగునీరు పారడం లేదని మాజీ అఖిల భారత సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉండవల్లి మండలం స్వగ్రామైన కంచుపాడు గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్డీఎస్ కాలువ ద్వారా ఎంతో మంది రైతులు వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.ఆర్డీఎస్ కాలువ నుంచి 80వేల ఎకరాలకు సాగునీరు పారాల్సి ఉన్న 40వేల ఎకరాలకు కూడా పారక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుకార్యక్రమంలో మాజీసర్పంచులు సురవరం లోకేశ్వర్‌రెడ్డి, శేషన్ గౌడ్‌పాల్గొన్నారు.

వేసవిశిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గట్టు, జనవరి 15 : వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శృతిలయ కల్చర్ అకాడమీ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఎల్ఎఓటీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను ఉమ్మడి జిల్లాలోని నారాయణపేట, గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్‌లో జిల్లాల్లో 30 రోజులు వేసవిశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాఠశాల స్థాయిలో బోధనా వృత్తి మీద ఆసక్తి గలవారు ఉద్యోగ అవకాశం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్ ఆపై స్థాయి అర్హత కలిగిన వారు ఈనెల 19వ ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే కనీస గణిత సామర్థ్యం పరీక్షకు హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9449985907, 6301006166లను సంప్రదించాలని వారు కోరారు.

రేషన్‌బియ్యం పట్టివేత

అలంపూర్ చౌరస్తా, జనవరి 14 : అక్రమంగా రేషన్ బియ్యాన్ని కర్నూల్ జిల్లాకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్న ఘటనా మంగళవారం చోటుచేసుకున్నది. ఏఎస్సై సుబ్బారెడ్డి కథనం మేరకు.. మానవపాడు మండలంలోని కొర్విపాడు గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ నాగన్న, లక్ష్మన్న, బడేసాబ్ అనే వ్యక్తులు ఆటోలో (ఏపీ39యూజి 5714) వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యం వేసుకుని అలంపూర్ చౌరస్తా సమీపంలో పోతులపాడుస్టేజి శివారులో వస్తుండగా పోలీసులు తనిఖీ చేయగా ఆటోలో నాలుగుక్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి ఆటోను ఉండవల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించి ముగ్గురిపై కేసున మోటు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

సోలార్‌ప్లాంట్‌కు భూమి పరిశీలన

ఇటిక్యాల, జనవరి 15 : పీఎం కుసుమ్ యోజన పథకములో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు మండలంలోని సాతర్ల, పెద్దదిన్నె గ్రామాల్లో భూమిని బుధవారం పరిశీలించినట్లు తాసీల్దార్ నరేందర్ తెలిపారు. సాతర్ల గ్రామంలో110 సర్వే నెం బర్‌లో 4ఎకరాల ప్రభుత్వభూమి, అలాగే పెద్దదిన్నెలో ఆలయానికి చెందిన 90ఎకరాల భూమిని గుర్తించామన్నారు. విషయాన్ని కలెక్టర్‌కు నివేదించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ భీంసేన్‌రావు, జయసింహా, ఏపీఎం కుర్మయ్య ఉన్నారు.

నవోదయ ఉచిత మాదిరి పరీక్ష

అమరచింత, జనవరి 15 : ఈనెల 18 కేంద్రీయ జవహర్‌నెహ్రూ విద్యాలయం ఆధ్వర్యంలో ఐదోతరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆరోతరగతిలో ప్రవేశానికి నిర్వహిస్తున్న నవోదయ ప్రవేశపరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆత్మకూర్ లిటిల్‌ఫ్లవర్ కోచింగ్‌సెంటర్ ఆధ్వర్యంలో ఉచితమాదిరి పరీక్షను నిర్వహిస్తున్నామని మీర్జా అన్వర్‌బేగ్, మీర్జా అక్తగ్‌బేగ్‌లు తెలిపారు. వివరాలకు 9441591776, 8019829211 నెంబర్లను సంప్రదించాలన్నారు.

గర్భిణికి యువకుల రక్తదానం

గోపాలపేట, జనవరి 15 : మండలంలోని ఏదుట్ల గ్రామానికి చెందిన ఇందిర అనే గర్భిణికి కాన్పుకోసం మంగళవారం వనపర్తి ప్రభుత్వ దవాఖానకు తీసుకురాగ, ఆమెకు పరీక్షలు చేసిన వైద్యులు రక్తం తక్కువగా ఉందని వెంటనే ఆమెకు ప్లాస్మా ఎక్కించాలని సూచించారు. దీంతో కుటుంబసభ్యులు బి పాజిటివ్ రక్తం కోసం చాలా బ్లడ్ బ్యాంకుల్లో వెతికారు. దొరకక పోవడంతో యువశక్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించినట్లు చైర్మన్ సాయితేజ తెలిపారు. సభ్యులు లోకేశ్ రక్తం దానం చేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ సభ్యులు శంకర్, రామకృష్ణ, శ్రీకాంత్, యాదయ్య ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు నివాళి

వనపర్తి టౌన్, జనవరి 15 : జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యకర్త సుగూరు రామస్వామి మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ నాయకులతో కలిసి మృతుడి ఇంటికి చేరుకొని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కంచె రవి, ముద్దుసార్, గోకం యాదవ్, శ్రీను, ఉన్నారు.

దుప్పట్లు పంపిణీ

అలంపూర్, జనవరి 15 : స్వామి వివేకానంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలోని జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం వద్ద పేదలకు, యాచకులకు, ఆనాథులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతియేడాది సేవా కార్యక్రమంలో భాగంగా దాత కొండేటి హనుమంతు రావు సౌజన్యంతో సుమారు 50మందికి దుప్పట్లు పంపిణీ చేసినట్లు సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్, కార్యదర్శి సంజీవనాయుడు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు కామాక్షి, దాసరి శ్రీనివాసులు, నాగమద్దిలేటి, రాము, బీసన్న, మనోహర్, మధు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

అలంపూర్, జనవరి 15 : రేజిలిం స్టార్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. భీమవరం పాఠశాల విద్యార్థులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో యూత్‌సభ్యులు మదుసూదన్‌రెడ్డి, అదాకర్‌నాయుడు, కృష్ణారెడ్డి, రామకృష్ణ, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రవి, హెచ్ఎం వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ప్రారంభం

వడ్డేపల్లి, జనవరి 15 : శాంతినగర్‌లో నాయకులు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీని నాయకులు జోగులాంబ ఆలయ చైర్మన్ కొంకల నాగేశ్వర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీనువాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారా మిఖిడ్డిలు ప్రారంభించారు.

కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సుజాత, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ పచ్చర్ల కుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గోపాలపేట, జనవరి 15 : మండలంలోని జింకల బీడు తండాకు చెందిన పాత్లావత్‌పిక్లీ(75) అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం తండాకు చెందిన ఆయా పార్టీల నాయకులు పరామర్శించి సూర్యానాయక్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.